జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శుక్రవారం | 11 | జూలై | 2025 | పేజీలు: 11

## గురుపౌర్ణమి పురస్కరించుకొని ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు

2



## హోర్డింగ్ల ఏర్పాటుపై వివరణ ఇవ్వండి

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**ఎంఏ యూడీ ముఖ్య కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్, అసి స్టెంట్ కమిషనర్(ప్రకటనలు) తదితరులకు నోటీసులు జారీ**

**తదుపరి విచారణ ఆగస్టు 6కు వాయిదా**



**హైదరాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో హోర్డింగ్ల ఏర్పాటులో ద్వంద్వ నిబంధనలు పాటిస్తున్నారన్న ఆరోపణలపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఎంఏ యూడీ ముఖ్య కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, జీహెచ్ఎంసీ కమిషనర్, అసి స్టెంట్ కమిషనర్(ప్రకటనలు) తదితరులకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీహెచ్ఎంసీ పరిధిలో 15 అడుగుల కంటే ఎత్తున్న అన్ని ఎస్ఈడీ ..మిగతా 2లో




## శ్రీరామ్ నగర్‌లో రెండు భవనాలు సీజ్



### వందలాది అక్రమ నిర్మాణాలు జరుగుతున్న రెండు భవనాలను తూతూ మంత్రంగా సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు

**శేరిలింగంపల్లి, జూలై10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ లో టౌన్ ప్లానింగ్ జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలను పరిశీలించి సీజ్ చేశారు. అదేవిధంగా సురభి కాలనీలో కూడా చేశారు.కానీ స్థానిక ప్రజలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వందలాది అక్రమ నిర్మాణాలు జరుగుతున్న కొన్ని మాత్రమే సీజ్ చేశారని మిగతా వాటిని ఎందుకు సీజ్ చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. శ్రీరామ్ నగర్ లో చాలా అక్రమ నిర్మాణాలు ఉన్న రెండింటిని ఎందుకు సిజ్ చేశారు. మిగతా వాటిని ఎందుకు సిజ్ చేయట్లేదు అని స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ్నగర్ సి బ్లాక్ లో ప్లాట్ నంబర్ 338,432, రెండు అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేయడం జరిగింది.అదేవిధంగా శ్రీరామ్ నగరిలో చాలా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ..మిగతా 2లో



## దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల జూలై 10(ప్రజా జ్యోతి): గురు పౌర్ణమి సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కర్ణాటకలోని శ్రీక్షేత్ర ఘనగాపూర్ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ప్రజలు సంతోషంగా జీవించాలని ప్రార్థించాను అన్నారు. అనంతరం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో నిర్మించిన ప్రసిద్ధ బుద్ధ విహార ఆధ్యాత్మిక కేంద్రాన్ని సందర్శించి ధ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి కృష్ణారెడ్డి ..మిగతా 2లో


## ఫోన్ ఊబిలో చిన్నారులు

### రోజుకు నాలుగు నుంచి ఆరు గంటలు ఫోన్లోనే ఉంటున్న పిల్లలు

### మొబైల్ కారణంగా దురలవాట్లకు దగ్గరవుతున్న చిన్నారులు, విద్యార్థులు

ధారూర్ జులై 10 (ప్రజా జ్యోతి): అన్నం తినకుండా మారాం చేస్తున్నారనో,అల్లరి ఆపడం కోసమో చాలా మంది తల్లిదండ్రులు పిల్లల చేతికి ఫోన్ ఇస్తుంటారు.మొదట్లో సరదాగా అనిపించినప్పటికీ క్రమేపీ వారికి అదోవ్యసనంగా మారుతుంది.దీంతో పిల్లలు ప్రతిరోజు ఎక్కువ సమయం ఫోన్ లోనే గడుపుతుంటారు.తాజాగా చిన్నారుల రోజువారి ఫోన్ వినియోగంపై ..మిగతా 2లో





## దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే యాదయ్య



**మొదటి పేజీ తరువాయి...**
చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, కందాడ నాగిరెడ్డి, అంజి యాదవ్ , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హోర్డింగ్ల ఏర్పాటుపై వివరణ ఇవ్వండి

**మొదటి పేజీ తరువాయి...**
హెూర్డింగ్లను తొల గించాలని ప్రభుత్వం జీవో 68 జారీ చేసింది. తొల గింపు చర్యలను నిలిపివేయాలని కోరుతూ 2024, జనవరి 25 నుంచి 2025, జూన్ 26 వరకు 19సార్లు వినతిపత్రాలు సమర్పించినా అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదంటూ తెలంగాణ ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సహా 53 ప్రకటన సంస్థలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. కొన్ని ప్రకటన సంస్థలకు ఇచ్చిన సడలింపును తమకు అమలు చేసేలా అధికారులను ఆదేశిం చాలని కోరారు. ఈ పిటిషన్ జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ. 'ఎంపిక చేసిన కంపెనీలకు సడలింపు ఇవ్వడం చట్ట బద్ధంగా అన్యాయం. పిటిషనర్ అసోసియేషన్, దాని సభ్యులు మున్సిపల్, రాష్ట్ర చట్టాలను కచ్చితంగా పాటిస్తున్నారు. జీహెచ్ఎంసీ, పట్టణ స్థానిక సంస్థలకు ప్రకటన రుసుములలో ఏటా కోట్లాది రూపాయలను చెల్లిస్తోంది. రాష్ట్రంలో లక్ష మందికి పైగా వ్యక్తులకు ఉపాధి కల్పిస్తోంది. వీరిలో కొందరికి ఒకలా.. మరికొందరికి మరోలా నిబంధనలు వర్తింపజేయడం సరికాదు. పిటిషనర్ అసోసియేషన్ ఇచ్చిన వినతిపత్రాలపై నిర్ణయం తీసుకునేలా అధికారులను ఆదేశించాలి. 15 అడు గుల కంటే ఎక్కువ ఎత్తులో హెూర్డింగ్ల ఏర్పాటుకు అనధికారిక ప్రతివాదులకు ఇచ్చిన సడలింపులను పిటిషనర్లకు వర్తింపజేయాలి' అని కోరారు. వాద నలు విన్న న్యాయమూర్తి తదుపరి విచారణ ఆగస్టు 6కు వాయిదా వేస్తూ ఆలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది విచారణ వాయిదా వేశారు.

## గురుపౌర్ణమి పురస్కరించుకొని ఆలయాల్లో ఎమ్మెల్యే పూజలు...

**తిరుమలగిరి జూలై 10 (ప్రజాజ్యోతి):** గురు పౌర్ణమి సందర్భంగా సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం వివిధ ఆలయాలను దర్శించి పూజలు నిర్వహించారు.వెస్ట్ మారేడ్ పల్లిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం,మోండా డివిజన్ పాలికా బజార్ లోని సాయిబాబా దేవాలయం,బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావు నగర్ లోని శ్రీ షిర్డీసాయి బాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా అభిషేకం చేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత,మాజీ కార్పొరేటర్ ఆకుల రూప,ఆలయ చైర్మన్ రేపాల వెంకటేశ్వర్లు,ఈఓ అరుణ కుమారి,నాయకులు ఆకుల హరికృష్ణ,మహేష్ యాదవ్,సభ్యులు నర్సింగ్ రావు, రాంమోహన్,పద్మజ,వెంకట్రావ్,శంకర్ రావు,గడ్డం రాజేష్,తలసాని స్కైలాబ్ యాదవ్,ఆకుల హరికృష్ణ,నాగులు,రాములు,మహేష్ యాదవ్,పద్మారావు నగర్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్,బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు,ఆలయ కమిటీ సభ్యులు మహేష్,పాండు,సాయి నాయకులు లక్ష్మీపతి,ప్రేమ్ కుమార్,మహేందర్ గౌడ్,కుమార్ యాదవ్,అంబులెన్స్ సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరామ్ నగర్‌లో రెండు భవనాలు సీజ్

**మొదటి పేజీ తరువాయి...**
అన్నింటిని సీజ్ చేయాలని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణాల వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారుతున్నాయి అని రోడ్లు,డ్రైనేజీ,మంచినీటి వసతి, విద్యుత్తు కనీస సౌకర్యాలు కల్పించకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు అని ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులపై మండిపడుతున్నారు. స్వయంగా ఫిర్యాదు చేసిన వత్రికలలో కథనాలు వచ్చిన వాట్సాప్ ద్వారా మేల్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేసిన చీమ కుట్టినట్లయినా లేదు. తూ తూ మంత్రంగా శ్రీరామ్ నగర్ లో రెండు బిల్డింగులను సీజ్ చేసి చేతులు దులుపుకున్నారు.అదే శ్రీరాంనగర్లో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి



వారికి కనబడటం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారి ఏసీపి వెంకటరమణ ను వివరణ కోరగా మా దగ్గర స్టాపు లేదు మేమేం చేయాలి పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు.డిసి ప్రశాంతి మేడం కూడా మా చేతిలో ఏమీ లేదని చేతులెత్తేస్తున్నారు. వీరు ఇలా చేసుకుంటూ పోతే అక్రమ నిర్మాణా దారులు రెచ్చిపోతున్నారు. అక్రమ నిర్మాణాదారులకు అడ్డు అదుపు లేకుండా వారికి తోచిన విధంగా ఐదు ఆరు ఏడు అంతస్తులు నిర్మిస్తున్నారని. వారిని అడిగే నాథుడే కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్వయంగా అక్రమ నిర్మాణాలను పరిశీలించి తగు చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఫోన్ ఊబిలో చిన్నారులు



ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్ కావడంతో స్మార్ట్ ఫోన్ పిల్లలకు అవసరంగా మారిందని ఇలా ఫోన్ ను వాడటం వలన పిల్లలు దురలవాట్లకు అలవాటుపడుతున్నారని తెలుస్తుంది.చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ అలవాటు చేసినప్పటికీ ఫోన్ విషయంలో వారిని నివారించలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మొదటి పేజీ తరువాయి...**
చేపట్టిన సర్వేలో 42.శాతంమంది 12 ఏళ్ళ లోపు పిల్లలు రోజులో 2 నుంచి 4 గంటలపాటు మొబైల్ స్ర్కీన్ కు అతుక్కుపోతోన్నారట,12.ఏళ్ళ వయసు కంటే పైబడిన పిల్లలు రోజులో 47 శాతం ఫోన్ చూస్తున్నారని వెల్లడెంది.12 ఏళ్ళు అంతకంటే పెద్ద వయసు పిల్లల కు ఎలాంటి షరతులు లేకుండా ఇంటర్నెట్ సౌకర్యం పొందుతున్నారాని సర్వేలో వెల్లడైంది.74 శాతం మంది పిల్లలు యూట్యూబ్ చూసేందుకు ఫోన్ వాడుతుంటే 12 ఏళ్లకు పైబడిన వారు సమయం వృధా కోసం ఫోన్లు వాడుతున్నట్లు తెలుస్తుంది.ప్రస్తుతం విద్యనుంచి వినోదం వరకు



# దాతల సేవలు చిరస్థాయిగా ఉంటాయి

**మండల విద్యాధికారి**

**ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి**

**మాజీ ఎంపీటీసీలు మన ఊరిలో విద్యాభివృద్ధికి నిరంతర కృషి**

**విద్యాభివృద్ధియే ముఖ్యం**

**మాజీ సర్పంచ్ మరియు యువజన సంఘాల అధ్యక్షుడు పాఠశాల అభివృద్ధి కన్వీనర్ ఈ వెంకటేష్ గౌడ్**





**పరిగి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** చిన్నారి బాలబాలికల ప్రగతికి పాఠశాల అభివృద్ధికి దాతలు చేసిన చిరు సహాయమైనా చిరస్థాయిగా ఉంటుం దని పరిగి మండల విద్యాధికారి ఏం గోపాల్ తెలియజేశారు. గురువారం పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు యందు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమ ంలో గ్రామ మాజీ సర్పంచ్ పి జయలక్ష్మి జగదీ శ్వర్, మాజీ ఎంపీటీసీలు జహీరాబాద్ జాంగిర్, పి మాణిక్యం తో కలిసి పాఠశాల యందు విద్యార్థుల కోసం దాతల సహాయంతో ఏర్పాటు చేసిన మిన రల్ వాటర్ ప్లాంట్ ను మండల విద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాణిక్యం మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉపాధ్యా యులు అంకితభావంతో కృషి చేస్తున్నారని తెలియ జేశారు. మాజీ గ్రామ సర్పంచ్ పి జగదీశ్వర్ మాట్లాడుతూ మన గ్రామాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహాయమైనా అందజేస్తానని తెలియజేశారు. మన ఊరిలోని బడిని అన్ని రంగాలలో కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ఉండే విధంగా అభివృద్ధికి దాతల సహాయంతో కృషి చేస్తానని యువజన సంఘాల అధ్యక్షుడు పాఠశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఈ వెంకటేష్ గౌడ్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాలలో వాటర్ ప్లాంట్ కు ఆర్థిక ంగా సహాయం చేసిన దాతల ందరినీ పాఠశాల ప్రధానోపాధ్యా యులు , ఉపాధ్యాయులు



మండల మండల విద్యాధికారి చేత శాలువలతో సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామా కార్యదర్శి బాల్ కిషన్, మాజీ ఉప సర్పంచులు నర్సింలు , మాసయ్య , పాఠశాల ఉపాధ్యాయులు ఎం నర్సింలు, రాజు, కవిత మేడం , గ్రామ పెద్దలు , మల్లయ్య , శ్రీనివాస్ , నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి , శేఖర్, మల్లేష్, జనార్దన్ గౌడ్, శ్రీనివాస్ జర్నలిస్టు వేమన, జనార్ధన్ అనంతయ్య, రామచంద్రయ్య, డాక్టర్ గఫార్, మహిళా సంఘాల అధ్యక్షులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# మహనీయుల విగ్రహాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షులు కే, మహేష్ కుమార్.**

**ధారూర్ జులై 10(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆలయా లకు,మహనీయుల విగ్రహాలకు రక్షణ లేకుండా పోయిందని దాడులకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షు డు కే,మహేష్ కుమార్ పేర్కొన్నారు .గురువారం బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షులు కే,మహేష్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద నిత్యం జనం ఉండే ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం ఎడమ చేతిని గుర్తు తెలియని దుండగులు విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని పేర్కొ న్నారు.మహనీయుల విగ్రహాల పై ఇలాంటి

దాడులు జరుగుతుంటే అది, కారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఈ ప్రభుత్వ హయాంలో రక్షణ లేకుండా పోతుం దని ఆయన మండిపడ్డారు.వెంటనే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు.భవిష్యత్తులో ఎక్కడ కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,జూలై 10 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలిం గంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.గత వరం ఉప్పల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్పొరేటర్స్ స్పోర్ట్స్ మీట్ లో షటిల్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి విజయం సాధించడం ఆనందంగా ఉందని, గురువారం హైదరాబాదు మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి గారు,తోటి కార్పొరేటర్స్,స్టాండింగ్ కమిటీ సభ్యులు మరియు కమిషనర్ కర్నన్ చేతుల మీదుగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్స్ కప్ స్వీకరించడం

నా జీవితంలో గర్వకారణమైన,మరిచిపోలేని ఘట్టం అని అన్నారు గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు మాదాపూర్ కార్పొరేటర్ వి జగదీశ్వర్ గౌడ్.ఈ అవకాశం ఇచ్చిన గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వాహకులకు,నా తోటి ఆటగాళ్లకు, కార్పొరేటర్లకు,నా ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు




## భృణ హత్యకు పాల్పడిన విజేత ఆస్పత్రి గుర్తింపును రద్దుచేసి వెంటనే సీజ్ చేయాలి

**ప్రజా సంఘాల డిమాండ్**



**పరిగి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణంలోని విజేత ఆస్పత్రిలో రెండు రోజుల క్రితం అబార్షన్ చేయడంతో కవల పిల్లలు మృతి చెందడానికి కారణమైన విజేత హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకుని వెంటనే సీజ్ చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బృణ హత్య లింగ నిర్ధారణ (1994) చట్టాన్ని అనుసరించి కేసును సుమోటోగా స్వీకరించి జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి విజేత ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆసుపత్రి తోపాటు డాక్టర్ యొక్క లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. పేద గర్భిణీ స్త్రీలకు మొదటి నెల నుండి 9వ నెల వరకు మా దగ్గరే చూయించుకుంటే సాధారణ కాన్పులు చేస్తామని లక్షల ప్యాకేజీలు మాట్లాడుకుని తీరా డెలివరీ సమయానికి ఏదో ఒక సాకు చెప్పి పేషంట్లను భయభ్రాంతులకు గురిచేసి సాధారణ కాన్పు కాదని సిజరిన్ చేస్తూ లక్షల డబ్బులు వసూలు చేస్తూ పేద గర్భిణీ స్త్రీల కుటుంబాలను అప్పుల పాలు చేసి పలు రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్న ప్రైవేటు ఆసుపత్రుల ఆగడాలను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నాం అని, లేనియెడల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షుడు సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం పరిగి తాలూకా కన్వీనర్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, జూలై 10 (ప్రజాజ్యోతి) :**పరిగి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వారికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అరవింద్ రావు, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, రవి కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి తండ్రి జన్మనిస్తారు ఆ జన్మకు జీవించే కళ గురువే నేర్పుతారు

**జిల్లా రజక సంఘం కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్**




**కుల్కచర్ల మండలం జూలై 10** కుల్కచర్ల మండల కేంద్రంలో గురు పౌర్ణమి సందర్భంగా కుల్కచర్ల జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న గురువులను ఘనంగా సన్మానించారు సందర్భంగా మోత్కూర్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ ఉజ్వలమైన భవిష్యత్తు కోసం గురువులు ఎంతగానో కృషి చేస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సిరిసిల్ల టివి9 విలేకరి మృతి బాధాకరం

**మృతుని కుటుంబానికి కోటిరూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి**

**విలేకరి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్**



**కొడంగల్ జులై 10 ప్రజా జ్యోతి న్యూస్ :** గత మూడు రోజుల క్రితం సిరిసిల్ల లో టివి9 జర్నలిస్ట్ ప్రసాద్ గుండెపోటుతో మరణించడం బాధాకరం అని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు. కోడంగల్ లోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీమంత్రి కెటిఆర్ నియోజకవర్గం సిరిసిల్ల అనేక రకాలుగా అభివృద్ధి చెందిందని, కొడంగల్ ను అదే తరహాలో అభివృద్ధి చేస్తానని అనేకసార్లు చెబుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతి చెందిన టివి9 జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతునికి కనీసం సొంత ఇల్లు లేకపోవడం, అంటే రాష్ట్రంలో జర్నలిస్ట్ ల పరిస్థితి ఎలా ఉందో చెప్పనవసరం లేదన్నారు, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, జర్నలిస్ట్ లను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు,మృతి చెందిన టివి9 జర్నలిస్ట్ ప్రసాద్ కుటుంబానికి కోటిరూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, డబుల్ బెడ్రూం ఇళ్ళు కట్టించి, మృతుని సంతానం ముగ్గురు పిల్లల చదువు భారాన్ని ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు,మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు.

# గురువులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**కాటేదాన్ లోని బిజెపి కార్యాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు**





**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** గురువులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజ న్ కాటేదాన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డివిజన్ లోని ముఖ్య నాయకులుతో కలిసి పలువురు గురువులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ప్రజలందరికీ గురు పౌర్ణమి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని గురువులను గౌరవించుకునే విధంగా భారతీయ జనతా పార్టీ కార్యక్రమంలో భాగంగా నిర్వహిం చుకుంటున్నది చాలా సంతోషంగా ఉందని అన్నారు.గురువు లేకుండా విద్య ఉండదు, విద్య లేకుండా జీవితం కాస్ట సాధ్యం అన్నారు. మన జీవిన దారిలో ప్రతి అడుగున వెలుగు నిచ్చే గురువులకి శత కోటి వందనాలు అన్నారు.మన జీవితాలను సన్మార్గంలో నడిపి మనకు విలువలను, మంచి ప్రవర్తనను నేర్పించి మంచి మార్గంలో నడిపేది గురువులే అన్నారు. గురువు లందరిని గౌరవించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. అందరి జీవితాలను తీర్చిదిద్దే గురువులన్నారు. గురువుల సేవలు చాలా గొప్పవి మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు యోగా గురువు భద్రయ్య, విశ్వకర్మ టెంపుల్ రామకృష్ణ చారి, ఉపాధ్యాయులు మాణిక్యం రెడ్డి, పాండిత్య గురువులు జీవన్ షా, మిస్టర్ ఇండియా రాకేష్, యోగా గురువు వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు జోగి రవి, బుచ్చిరెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, సంతోష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తలారి చిన్న, బబ్లు,ఎల్వి రెడ్డి, అడిగే రాజు ,నరసింహ, మధుసూదన్ రెడ్డి, మజార్, ప్రభుదాస్,రామారావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ రఘునాథ్ రెడ్డి





**శేరిలింగంపల్లి,జూలై 10 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఫేస్ 2 లో గల శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన వేడుకలలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానమార్గంలో ముందుకు నడిపించే జ్ఞానదాతలైన గురువులకు నమస్సులతో గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.సనాతన భారతీయ సంప్రదాయంలో గురు వుకు విశేషమైన స్థానం ఉంది. ఏ తరహా విద్యను నేర్పే గురువైనా పూజనీయుడే! తల్లి దండ్రుల తరవాత అంతటి సమున్నతమైన స్థితి గురువులది. ఆచరించి చూపి విద్యార్థు లకు ఆలంబనగా నిలిచేది ఆచార్యుడు.శ్రద్ధాసక్తులతో, భక్తి విశ్వాసాలతో గురువు నుంచి జ్ఞానాన్ని అందుకునే విద్యార్థికి భవిష్యత్తు బంగారు మయమవుతుంది' అని మనుస్మృతి ప్రస్తావించింది. వ్యాస జయంతి. గురు పరంపరలో విఖ్యాతి చెందిన వ్యాసుడు నిండు పున్నమి రోజున ఆవి ర్భవించి, తన సుజ్ఞానమనే సిరివెన్నెల వెలుగులతో ఆర్ష ధర్మాన్ని, ఆధ్యాత్మిక సంప్రదా యాన్ని దీప్తిమంతంగా ఆవి ష్కరించారు.అమూల్యమైన వేదరాశిని సంస్కరణ చేసి, నాలుగు వేదాలుగా విభజించి, వేద వ్యాసుడయ్యారు అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.శ్రీకృష్ణ పరమాత్మకు సమకాలీనుడిగా వ్యాసుడు అవతరించి కృష్ణ ద్వైపాయనుడిగా ఆది గురువుగా తేజరిల్లాడు. గురుపూర్ణిమ పర్వదినాన్ని వేదవ్యాసుడి పరంగానే జరుపుకో వాలని 'గణేశ పురాణం' నిర్దేశించింది. నైమిశా రణ్యంలో వేదవ్యాసుడు తపస్సు చేసి గణపతి సాక్షాత్కారం పొందినాడు అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సుప్రజ ప్రవీణ్, మిరియాల రాఘవరావు, ఉరిటీ వెంకట్ రావు, శ్రీనివాస్ నాయక్, రాజయ్య ,సందీప్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**రెడ్డిశెట్టి శ్రీనివాస్**

**విద్యార్థులకు బ్యాగ్ షూస్ టై బెల్ట్ పంపిణీ చేసిన రెడ్డిశెట్టి ఫ్యామిలీ**



**చేవెళ్ల జూలై 10(ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గురువారం "రెడ్డిశెట్టి ప్యామిలీ" చేస్తున్న పలు సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, దామరగిద్ద గ్రామంలో చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు వారికి అవసరమైన స్కూల్ బ్యాగులు, షూస్, సాక్స్, టై, బెల్టులు మరియు బ్యాడ్జిలు అందజేశారు.ఈ సందర్భంగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు, ప్రైవేటు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి తేడా కనపడకుండా ఉండేందుకు ఇలాంటి మౌలిక వసతులు కల్పించి మంచి నాణ్యమైన చదువుకోసం కావాల్సిన వస్తు, సామగ్రిని అందిస్తున్నామని తెలియచేశారు. పిల్లలు ఇలాంటి సదుపాయాలను ఉపయోగించుకుని ఉన్నత చదువులు చదివి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిశెట్టి కుటుంబసభ్యులు వీరయ్య, నర్సింలు, ప్రకాశం, ప్రభు మరియు సాయి సచిన్, సత్యసాయి సేవాసమితి ఇంచార్జిలు అయ్యవారి గోపాలాచారి, చేగూరి మాణిక్య రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

**అనుమతి లేకుండా ఎవరు కట్టడాలు చేయకూడదు**

**అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు**

**జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్**

**అత్తాపూర్ లో అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు**





**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని గురువారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాలతో సీజ్ చేసిన రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ కోర్టు ఆర్డర్ ప్రకారం అనుమతి లేకుండా నిర్మించిన భవనాలకు నోటీసు ఇవ్వడం జరిగిందని షోకేస్ నోటీసు ఇచ్చిన తర్వాత కూడా వినకుండా అలాగే నిర్మాణం చేపట్టారని అన్నారు. దానిపై చర్యలో భాగంగా అత్తాపూర్ లోని ఇంటి నెంబర్- 4-1-114 అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని చట్ట ప్రకారం గురువారం జిహెచ్ఎంసి ఎసిపి, టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ఇద్దరు వెళ్లి సీజ్ చేయడం జరిగిందన్నారు. అనుమతి లేకుండా నిర్మించిన భవనాలన్నింటిని భవిష్యత్తులో చర్యలు భాగంగా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అనుమతి లేకుండా ఎవరు నిర్మాణాలు చేపట్ట వద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనుమతి లేకుండా నిర్మిస్తే సీజ్ చేయడం గాని, కూల్చి వేయడం గాని జరుగుతాయి కాబట్టి, అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనుమతులు తీసుకోండి సక్రమంగా నిర్మాణం చేసుకోవాలన్నారు. అనుమతులు తీసుకొని నిబంధనల ప్రకారం రోడ్డుకు సెట్ బ్యాక్ ఫాలో అవుతూ నిర్మాణం చేపట్టాలని జిహెచ్ఎంసికి సహకరించాలని, ఇంటి యజమానులను, బిల్డర్లను కోరుతున్నామన్నారు.

## బోనాల పండుగ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కి ఆహ్వానం



**పరిగి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** పరిగిలో పట్టణంలో ఈ నెల 13 ,14 తేదీల్లో జరగబోయే బోనాల పండుగ సందర్భంగా పరిగి గంగపుత్ర సంఘం తరుపున బోయవాడ యువకులు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బోనాల జాతరకి పాల్గొనాలని వారి నివాసంలో గంగపుత్ర సంఘం యువకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, గంగపుత్ర సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ లు అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వెంకటేష్ మహారాజు




**బషీరాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కొర్విచేడ్ (గని) గ్రామంలో గురువారం రోజు ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్దిదారులకు పట్టాలను గ్రామ నాయకులతో కలిసి అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెస్ వెంకటేష్ మహరాజ్ ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎలక్షన్లో మాట ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్న మాట ప్రకారం అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఇంకా ఇల్లు లేని వారు నిరుపేదలు ఉంటే వారికి కూడా విడుతలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మునీర్, హనుమంతు. సేవ్య నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మండల నూతన తహసీల్దార్ వెంకటేశ్వరికి హ్యూమన్ రైట్స్ సన్మానం




**పరిగి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరి ని గురువారం హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీస్ తరఫున శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, ప్రజలకు సమర్ధ సేవలందించడంలో ఆమె ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మొహమ్మద్ హుస్సెని, జిల్లా వాయిస్ ప్రెసిడెంట్ వెంకటయ్య ముదిరాజ్, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ రెడ్డి హ్యూమన్ రైట్స్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివరాజ్, హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శిబుచ్చయ్య తోపాటు హ్యూమన్ రైట్స్ సభ్యులు హాజరయ్యారు.

# బోనాల పండుగకు భక్తులకు అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలి



**నర్సబాయ్ కుంట వద్ద పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి**

**మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్**

**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** బోనాల పండుగ సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ వెంకటేష్ అన్నారు.మైలార్దేవుపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ వెంకటేష్ ఆధ్వర్యంలో మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని వివిధ మస్తీలలో బోనాల పండగ సందర్భంగా మౌలిక వసతులు కల్పించాలని, నర్సాబాయి కుంట వద్ద పార్కు, ఒపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ నిర్మించాలని కోరుతూ స్థానిక నాయకులతో కలిసి మైలార్దేవుపల్లి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూబోనాల పండుగ వస్తున్న సందర్భంగాడివిజన్ లోని వివిధ బస్తీలల్లో ఉన్న గుంతల రోడ్లకోసం ప్యాచ్ వర్క్స్ చేయాలని,అలాగే ప్రతీ బస్తీలల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసి అదేవిధంగా, ప్రతీ దేవాలయాల దగ్గర డేలైట్లు ఏర్పాటు, బస్తీలోపల వీధి లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు.నర్సాబాయ్ కుంటను డివిజన్ లోనే మంచి పార్క్,ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేసి మంచి పూల మొక్కలతో కూడిన గ్రీనరీని ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ఉన్న ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

దానిపై డిప్యూటీ కమిషనర్ రవికుమార్ సానుకూలంగా స్పందించారని త్వరలోనే అధికారులతో చర్చించి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అక్కెం రాఘ యాదవ్ ,బుదేవి,ఎడ్లకాడి సూర్యం,కొంపల్లి జగదీష్,సురేష్ ముదిరాజ్,సునీల్, శంకర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## తాడుబందు వీరాంజనేయస్వామి హుండీ ఆదాయం 29లక్షలు...

**తిరుమలగిరి జులై 10 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానం హుండి లెక్కింపు ఆలయ అధికారులు,పోలీస్ శాఖ,భక్తుల సమక్షంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్బంగా భక్తులు వివిద రూపంలో అందజేసిన కానుకల ఆదాయం 29లక్షల 25వేల 832 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈఓ ఎ నరేందర్ తెలిపారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన ఈ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ అండాలు,బోయినపల్లి పోలీసుల పర్యవేక్షణలో దేవస్థానం హుండీలు లెక్కింపు చేయగా 27లక్షల 7వేల 381రూపాయలు నోట్ల రూపేణా,నాణెముల రూపంలో 2లక్షల18వేల 451లు రాగా మొత్తం 29 లక్షల25వేల 832 రూపాయలు వచ్చినట్లు ఈఓ తెలిపారు.అదేవిదంగా విదేశి కరెన్సీ రూపంలో 2యుఎస్ డాలర్ లు,5 ఆస్ట్రేలియా డాలర్ లు వచ్చాయని తెలిపారు.ఈ హుండీ లెక్కింపులో దేవస్థాన అర్చకులు,ఆలయ సిబ్బంది,భక్తులు,పలువురు దాతలు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి




మహేశ్వరం, జులై 10,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణపురం డివిజన్‌లో అల్మాపురి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా స్వామివారిని దర్శించుకుని హారతులు సమర్పించి. ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ చైర్మన్ తలాటి రమేష్ నేత, ప్రధాన అర్చకులు జయంత్, సందీప్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు గమనించాలి

**జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**



మహేశ్వరం, జులై 10, (ప్రజా జ్యోతి ) బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు గమనించాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. గురువారం విలేఖరులకు అందిజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనించాలని బిఆర్ఎస్ అధికారంలో వుండగా కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం చాలని, ఏపికి 64 శాతం తీసుకోవచ్చు అంటూ బిఆర్ఎస్ అదినేత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు ద్రోహం చేసారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు మరింత ఎక్కువ వాటా వచ్చేది. తెలంగాణకు అదనంగా 220 టిఎంసిల నీటి వినియోగం పెరిగేది. కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం పేరుతో కూళేశ్వరం నిర్మాణం చేసి లక్ష కోట్ల ప్రజా దన్నాన్ని దుర్వినియోగం చేసి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని అన్నారు. తప్పులన్నీ బిఆర్ఎస్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని బిఅర్ఎస్ చేస్తున్న విమర్శలను, తప్పుడు ప్రచారాలను ప్రజలు గ్రహించాలని పాండురంగా రెడ్డి కోరారు.

# అరకకు తగ్గని క్రేజ్



**పల్లెల్లో పెరిగిన డిమాండ్**

**యంత్రాలున్నా వీటి వైపు మొగ్గు**

**అరకకు తగ్గని ఆదరణ.. రోజుకు 1500 నుంచి 2000 వరకు ఆదాయం**

**ఉత్సాహం చూపుతున్న రైతులు**

కొడంగల్ జులై 10 ప్రజా జ్యోతి న్యూస్ :వ్యవసాయానికి ఆధారం కాడెడ్లు.. అందుకే రైతులు వాటిని ప్రాణంలా చూసుకుంటారు.. సాగు పనుల్లో కీలక పాత్ర పోషించే ఈ ఎడ్లను అన్నదాతలు తమ కుటుంబసభ్యులుగా భావిస్తారు.. పొలాన్ని చదును చేసి విత్తనాలు వేసేంత వరకు, పొలాల్లో నాగలి, గొర్రు తోలడం, మొక్కజొన్న, మిరప తదితర పంటలు నాటేందుకు పంటల్లో కలుపు తీసేందుకు గుంటుక తోలడం వంటి పనులను ఎడ్లను ఉపయోగిస్తారు, ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్‌లోకి అత్యాధునిక యంత్రాలు వచ్చినా ఎడ్లకు ఉన్న ఆదరణ మాత్రం తగ్గడం లేదు, మొక్కజొన్న, కంది, పత్తి పంటల్లో కలుపు తీతకు తప్పనిసరిగా గుంటుక తోలడం కోసం కాడెడ్లు అవసరం ఉండడంతో వాటికి డిమాండ్ పెరిగింది,

**ఎడ్ల తోనే ఎక్కువ ఉపయోగం**

గతంలో ప్రతి ఇంటిలో రైతులు తమ వ్యవసాయ పనులకు, మరికొన్ని ఆవులు, పాడి గేదెలను పెంచుకునేవారు. వాటికి మేత కోసం కొంత భూమిని వదిలేసేవారు, ఇప్పుడు మారిన పరిస్థితుల్లో యంత్రాలు ఎక్కువ వచ్చిన దీనికి తోడు వ్యవసాయ పనుల్లో ఒకరికొకరు సహకరించుకుంటూ నాగళ్లతో పొలం చదును చేయడం, గుంటుక తోలడం, గొర్రు తోలడం, విత్తనాలు వేయడం వంటి పనులు చేసుకునేవారు, పశుగ్రాసం, కూలీల కొరతతో పాటు చిన్న, సన్నకారు రైతులు ఇప్పటికీ పశుపోషణ గ్రామాల్లో పశువులను పెంచుకుంటూ వ్యవసాయానికి వాడుతున్నారు, ఆధునిక వ్యవసాయ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వ్యవసాయ ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లను రాయితీపై అందించడంతో గ్రామాల్లో, తండాల్లో ట్రాక్టర్ల సంఖ్య పెరిగింది, అయినప్పటికీ రైతులు మాత్రం నేటికీ కాడెడ్లతో వ్యవసాయం చేస్తున్నారు, పంటల్లో కలుపు తీసేందుకు ట్రాక్టర్లు, ఇతర యంత్రాల కంటే ఎడ్లతోనే ఎక్కువ ఉపయోగం ఉండడం వల్ల ఎడ్లున్న రైతులకు చేతినిండా పని ఉంటుంది,

**గ్రామాల్లోనే ఉపాధి..**

గ్రామాల్లో కాడెడ్లున్న వారికి ఉపాధి దొరుకుతుంది. పొలాలు చదును చేయడం, పత్తి విత్తనాలు నాటేందుకు అచ్చు వేయడం, విత్తనాలు వేసేందుకు గొర్రు తోలడం వంటి తదితర పనులకు రోజుకు రూ.1500 నుంచి రూ.2000 వేల వరకు తీసుకుంటున్నారు, అదనంగా ఇంకో కూలీకి రూ.500 ఇచ్చి మరి కలుపు తీత పనులు చేయిస్తున్నారు, ఇలా ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు వ్యవసాయ పనులతో బిజీగా ఉంటున్నారు, ప్రస్తుతం వర్షాలు ఎక్కువ పడటంతో పొలాల్లోని పంటల్లో కలుపు మొక్కలు, గడ్డి ఎక్కువ పెరిగి పోవడంతో గుంటుక, దంతెలకు మరింత డిమాండ్ పెరిగింది,

**ఎద్దులతోనే వ్యవసాయం బాగా చదునవుతుంది**

నర్సిములు బుల్కాపూర్ రైతు ఎండాకాలం మాత్రమే యంత్రాలు పనికి వస్తాయి, వర్షాకాలం పంట పొలాలలో ట్రాక్టర్లతో వ్యవసాయం చెయ్యలేం, ఎడ్లతో వ్యవసాయం బాగా చదునవుతుంది, బాడిగెకు 2000 రూపాయలు వస్తాయి, ఎప్పటికైనా ఎద్దు లేకుండా వ్యవసాయం చేయలేము.

## సంవత్సరంలో కంటోన్మెంట్ అభివృద్ధికి 10కోట్లు నిధులు సమకూర్చాం

**రాష్ట్రం నుండి ఎమ్మెల్యే తీసుకొచ్చిన నిధులు ఎన్ని...**

**నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద.**



తిరుమలగిరి జులై 10 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎలాంటి అభివృద్ధి చేశారో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శ్వేతపత్రం విడుదల చేయాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటేడ్ సభ్యు రాలు బానుక నర్మద డిమాండ్ చేశారు. బోయి న పల్లి కంసారీ బజార్ మూవీస్ పార్ట్ చౌరస్తాలో గురుపౌర్ణమి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బోర్డు నామినేషన్ సభ్యురా లు మాట్లాడుతు సొమ్మొకడిది సోకొకడిది అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. సొమ్ము మాదే సోకుమాదే,సొమ్ము అంటే రక్షణ శాఖ భూములు ,సోకు అంటే రక్షణ శాఖ నుండి వచ్చే నిధులు అని ఎమ్మెల్యే తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి నియోజకవర్గ అభివృద్ధికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంద ని,రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన టిపిటి నిధులు గత సంవత్సరం కాలంగా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంటని,అది ఎవరి సొమ్ము ఎవరి సోకు అని ప్రశ్నించారు. టిపిటి నిధులు నేరుగా వచ్చే నిధులని ఆ నిధులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా వ్యవహరి స్తు అభివృద్ధికి అడ్డుపడుతున్నాయని అన్నారు .కంటోన్మెంట్ అభివృద్ధికి మేము ఆ నిధులను అడుక్కునే విధంగా ఉందని,కాబట్టి ఎమ్మెల్యే శ్రద్ధతో ముందు ఆ నిధులు తీసుకురావాలని సూచించారు. తనతోపాటు గతంలో పనిచేసిన నామినేటెడ్ సభ్యులు కూడా గత సంవత్సర కాలంలో కంటోన్మెంట్ అభివృద్ధికై సుమారు10 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చామని తెలిపారు. మరి గత సంవత్సర కాలంగా మీరు తీసుకొచ్చిన నిధులు ఏమిటో బహిరంగంగా శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

**జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి**

**పరిగి, జూలై 10 (ప్రజాజ్యోతి) :** 2015 సంవత్సరం లో పరిగి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 142/2015 ,అండర్ సెక్షన్ హత్య (సెక్షన్ 302 ఐపీసీ), హత్యాయత్నం (సెక్షన్ 307 ఐపీసీ) ల క్రింద నమోదైన కేసులో ముగ్గురు నిందితులకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి గురువారం సెక్షన్ 302 %ఖ్రాజ% (హత్య) లో నిందితులకు ఒక్కొకరికి జీవిత ఖైదు మరియు 3000 రూపాయల జరిమానా తోపాటు 307 %ఖ్రాజ% (హత్యాయత్నం) ఆర్ డబ్ల్యు 34 లో నిందితులకు ఒక్కొకరికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష అలాగే 2000రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో మరో 6 నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించవలసి ఉంటుంది) విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. అట్టి కేసుకు సంబంధించిన వివరాలు ఇట్టి విధంగా ఉన్నాయి. ఈ కేసులో ఫిర్యాది అయిన గొల్ల బిచ్చన్న బావ పరిగి మండలం బొంపల్లి గ్రామస్తుడైన ముద్దమ్ శ్రీనివాస్ ను పాత భూమి గొడవలు మనసులో పెట్టుకొని తేది 17.07.2015 రోజున వారి పాలివరైన ఏ1: ముద్దం గోపాల కృష్ణయ్య అలియాస్ కృష్ణయ్య, ఏ2: నిదూరం అంజిలయ్య, ఏ3: నిదూరం నరసమ్మలు, ముద్దం శ్రీనివాస్ పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ పూర్ గ్రామం లో తమకు ఉన్న పొలం లో పని చేస్తుండగా నిందితులు వచ్చి భూమి విషయం లో గొడవపడి ముద్దమ్ శ్రీనివాస్, ఆయన తండ్రి ని ఇనుప కర్రు, కట్టెలతో కొట్టగా ఫిర్యాదు దారుని బావ అయిన ముద్దం శ్రీనివాస్ అక్కడికక్కడే చనిపోయినాడు అని పిర్యాదుమేరకు అప్పటి పరిగి ఎస్ఐ వై. నాగేశ్ (ఎస్.ఐ. పరిగి పి.ఎస్., ప్రస్తుతం సి.ఐ.పి. తాండూరు రూరల్) మొదటి దర్యాప్తు అధికారిగా వ్యవహరించి కేసు నమోదు చేయడం జరిగింది. రెండవ దర్యాప్తు అధికారిగా అప్పటి పరిగి సిఐ పి. ప్రసాద్ ( ప్రస్తుతం సి.ఐ.పి. నందిగామ పి.ఎస్.) ఇట్టి కేసులో దర్యాప్తు పూర్తి చేసి గౌరవ జిల్లా కోర్ట్ నందు చార్జ్ షీట్ సమర్పించగా జిల్లా గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విన్న తర్వాత నిందితులకు ఈ రోజు శిక్ష విధించడం జరిగింది.

**శిక్ష పడిన నిందితులు:**

**ఏ1:** ముద్దం గోపాల కృష్ణయ్య అలియాస్ కృష్ణయ్య (తండ్రి: ముద్దం రామయ్య, వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: బొంపల్లి గ్రామం, దోమ మండలం, వికారాబాద్ జిల్లా)

**ఏ2:** నిదూరం అంజిలయ్య (తండ్రి: దివంగత రామయ్య, వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: బొంపల్లి గ్రామం, దోమ మండలం, వికారాబాద్ జిల్లా)

**ఏ3:** నిదూరం నరసమ్మ (భర్త: అంజిలయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: బొంపల్లి గ్రామం, దోమ మండలం, వికారాబాద్ జిల్లా)

పైన పేర్కొన్న ముగ్గురు నిందితులకు సెక్షన్ 302 ఐపిసి (హత్య) లో నిందితులకు ఒక్కొకరికి జీవిత ఖైదు మరియు 3000 రూపాయల జరిమానా అలాగే 307 ఐపిసి (హత్యాయత్నం)ఆర్ డబ్ల్యు 34 లో నిందితులకు ఒక్కొకరికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 2000రూపాయల జరిమానా విధించబడింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో 6 నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించవలసి ఉంటుంది.

ఈ కేసులో సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాల సేకరణ ద్వారా నిందితులకు శిక్ష పడేలా చేసిన పోలీస్ మరియు ప్రాసిక్యూషన్ అధికారులు అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి వై. నాగేశ్ (అప్పటి ఎస్.ఐ. పరిగి పి.ఎస్., ప్రస్తుతం సి.ఐ.పి. తాండూరు రూరల్), రెండవ దర్యాప్తు అధికారి ప్రసాద్ (సి.ఐ.పి., ప్రస్తుతం సి.ఐ.పి. నందిగామ పి.ఎస్.), బ్రీఫింగ్ అధికారి ఎన్. శ్రీనివాస్ (డి.ఎస్.పి. పరిగి), ఎస్. శ్రీనివాస్ రెడ్డి (సి.ఐ.పి. పరిగి), ఎం. సంతోష్ కుమార్ ( ప్రస్తుత పరిగి ఎస్.ఐ.), కోర్ట్ డ్యూటి అధికారి పి. జగన్ మోహన్ రెడ్డి, లైజన్ ఆఫీసర్ బి. వీరన్న (ఎస్.ఐ.) లను జిల్లా ఎస్పీ అభినందించినారు.

ఈ తీర్పు నేరస్తులకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష తప్పదని ఈ తీర్పు రుజువు చేస్తుందని వారు పేర్కొన్నారు.

# ఆషాడమాష గోరింటాకు సంబరాలు నిర్వహించిన అనూష మహేష్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ లక్ష్మీ గణపతి దేవాలయము, హుడా కాలనీలో బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ మహిళ మోర్చా సమక్షంలో గీతా పారాయణ ప్రవచనం, మహిళలకు ఆషాడమాసం గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు.అలాగే వివిధ కళాకారులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పా రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత! కొన్ని వేల సంవత్సరాల నుంచి లోకాన్ని ప్రభావితం చేస్తూ ఉంది. ప్రపంచం ఎంతగా మారినా, మనిషి జీవితం ఎంత మారినా... భగవద్గీత ఇప్పటికీ మనకి దారి చూపిస్తూనే ఉంది. పుట్టుక దగ్గర నుంచీ చావు దాకా,నాయకత్వం దగ్గర నుంచీ యుద్ధం దాకా ప్రతి రంగానికీ ఉపయోగపడుతోంది అన్నీ సందర్భంగా తెలియజేశారు.అలాగే గోరింటాకు సంబరాలు అంటే ఆషాడ మాసంలో మహిళలు తమ చేతులకు గోరింటాకు పెట్టుకుని జరుపుకునే సంబరాలు అని, ఇది ఒక సంప్రదాయ పండగలగా తెలంగాణలో జరుపుకుంటారని, మహిళలు గోరింటాకు పెట్టుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని, అంటువ్యాధులను దూరం చేసుకుంటారని,ఈ సంబరాలు ఆషాడ మాసంలో ప్రత్యేకంగా మహిళలు జరుపుకుంటారని,ఈ గోరింటాకు సంబరాల కార్యక్రమాన్ని మహిళలు ఇంత పెద్ద ఎత్తున జయప్రదం చేసినందుకు,వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వక్తలు మోహన్ రావు,మహేశ్వర్,వేముల వేణుగోపాల్,మహిళా నాయకులు పద్మాగారు, మేరీ,పార్వతి,నిర్మల, వినయ,దేవాల్,శ్రీనివాస్ యాదవ్,పవన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల సొసైటీలో రూ. 267కే యూరియా బస్తా

**సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల జూలై 10(ప్రజా జ్యోతి):** చేవెళ్ల సహకార సంఘం గోదాంలో యూరియా అందుబాటులో ఉందని చేవెళ్ల సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి తెలిపారు. రైతులు 267 రూపాయలు చెల్లించి యూరియా బస్తా తీసుకోవాలని కోరారు. చేవెళ్ల సొసైటీ పరిధిలోని రైతులు, కౌలు రైతులు తమ ఆధార్ కార్డు చూపించి యూరియా బస్తా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వెంకటయ్య, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్,మాజీ వార్డు సభ్యులు, ఈరమొల్ల మల్లేష్, సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ నీళ్లు

**ఫిర్యాదులు చేసినా పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు...**



**తిరుమలగిరి జులై 10 (ప్రజాజ్యోతి)** గత పది రోజులుగా బోయినపల్లిలోని లయన్స్ టౌన్ కాలనీలో డ్రైనేజీ నీళ్లు రోడ్డుపై పొంగిపొర్లతు దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు వాపోతున్నారు.రోడ్డుపై డ్రైనేజీ నీళ్లు లీక్ అవుతున్నాయని స్థానిక జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన వస్తున్నాం చేస్తాం చూస్తామంటు జిహెచ్ఎంసి అధికారులు కాలం వెల్లదీస్తున్నారు తప్ప డ్రైనేజీ లీకేజీ పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు డ్రైనేజీ నీళ్లు లీక్ అవకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కుల్కచర్ల ప్రజా గొంతుక రిపోర్టర్ ఘంటసాల పెంటయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కుల్కచర్ల ప్రెస్ క్లబ్ వన్ రిపోర్టర్లు



**కుల్కచర్ల మండలం జూలై 10 ప్రజా జ్యోతి** కుల్కచర్ల మండలం కేంద్రంలో ప్రజా గొంతుక రిపోర్టర్ పెంటయ్య జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ వన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం కార్యదర్శి మోత్కూరు వెంకటేష్ ఐలగారి కృష్ణయ్య బోరకొండ అంజి కుల్కచర్ల మండలం ప్రెస్ క్లబ్ వన్ సభ్యులు కేశవులు వై రాములు శ్రీను కృష్ణ నెమలి కంటి కృష్ణ ప్రవీణ్ తదితరులు ప్పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు

## బడుగుల ఆశలు నెరవేరేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నడ్డి విజయ్



**యాచారం, జులై 10 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పాలనలోనే బడుగు బలహీన వర్గాల ఆశలు నెరవేరుతాయని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నడ్డి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం యాచారంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. పేదవారి కనీస అవసరాలు గూడు అని పేదల సంక్షేమం కోసం పేదల కళ్ళల్లో ఆనందం చూసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నిజమైన పేదవారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లతోపాటు అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మేలు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన వారందరిని గుర్తించి సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### హక్కుల సాధన కొరకు జర్నలిస్టులు ఐక్య పోరాడాలి

### టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు

### గండిపేట మండలం ఖానాపూర్ లో టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం కమిటి సమావేశం



**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు. గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టి డబ్ల్యు జే ఎఫ్ ) రాజేంద్రనగర్ నియోజకవర్గ స్థాయి సమావేశం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం ఖానాపూర్ లో నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్, ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడబ్ల్యూజెఎఫ్ నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు కలాల్ సుదర్శన్ గౌడ్, మేతుకు శ్రీనివాస్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని తెలిపారు. గత ఎన్నికల్లో జర్నలిస్టుల సమస్యలు



పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఆ పార్టీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ నెరవేరలేదన్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడుతున్న మీడియా రంగాన్ని పట్టించుకోకపోవడం వల్ల అందులో పని చేస్తున్న జర్నలిస్టుల జీవితాలు ఆగమవుతున్నాయని తెలిపారు. వార్తలు రాసే క్రమంలో జర్నలిస్టులపై అనేకమైన దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఇండ్ల స్థలాలు, కొత్త అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఉద్యోగ భద్రత, గౌరవ వేతనం, పెన్షన్ హెల్త్ కార్డులు, పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో యూనియన్లకతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కలాల్ సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్, సలహాదారు కే. యాదయ్య, ఉపాధ్యక్షులు ప్రభాకర్ , పీ.మాధవా చారి, సహాయ కార్యదర్శులు యాదగిరి, శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి జ్ఞానేశ్వర్, విజయ్, కిట్టు ప్రసాద్, సుధీర్ కుమార్, అనిల్ కుమార్, జీ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలి

### కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### ప్రజా సమస్యలపై ఆపో్క కాలనీలో జిహెచ్ఎంసి అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా సమస్యలపై గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ లోని ఆపో్క కాలనీలో గురువారం జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులతో పర్యటించి కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి ప్రజా సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్ పరితో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యతల్లో పాలు లేకుండా నన్నుత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కొరవడితే సహించేది లేదన్నారు. డివిజన్ పరిధిలో త్వరతగతిన దశల వారీగా



పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బోనాల పండుగ సమీపిస్తున్న తరుణంలో దేవాలయాలకు వెళ్లే రోడ్లతోపాటు దేవాలయ చుట్టూ పక్క ప్రాంతాలలో రోడ్డు మరమ్మతులు చేసి ప్యాచ్ వర్క్ త్వరగా వేయించాలన్నారు. కాలనీలో లైట్లు ఏర్పాటుచేసి, కాలనీలాన్ని పరిశుభ్రంగా ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అన్నారు. డివిజన్లో ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, నాయకులు బుచ్చిరెడ్డి, ఎస్వి రెడ్డి, సురేష్, నరేష్ యాదవ్, మన్మోహన్ రెడ్డి, సతీష్, శంకర్, మధుసూదన్ రెడ్డి, నారాయణ, శాంతమ్మ, పారిజాతం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో ప్రభుత్వ భూమిలో రైతులతో మాట్లాడుతూన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్



**యెన్కెపల్లి భూ బాదితులకు బీజేపీ అండగా ఉంటుంది**

**బాదితులకు న్యాయం జరిగేందుకు త్వరలో పూర్తి కార్యచరణతో ముందుకు వెళ్తాం**

**బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్**

**మండల అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్ దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

మొయినాబాద్ జూలై 10(ప్రజా జ్యోతి) యెన్కెపల్లి లోని భూబాదితులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని.. బాదితులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేయడానికి చేవెళ్ల ఎంపీ కొం డా విశ్వేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో కార్యచరణ రూపొందించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ నగర శివారులోని యెన్కెపల్లి లోని సర్వే నంబర్ 180లోని 99 ఎకరాల 14 గుంటల ప్రభుత్వ భూమిలో రాష్ట్ర ప్రభుత్వం గోశాల ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. సదరు స్థలంలో సాగు చేసుకుం టున్న రైతులు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. గురువారం భూబాదితులతో రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర బీజేపీ శాఖ యెన్కెపల్లి భూబాదితులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మండలంలో సాగుకు పనికిరాని అనేక ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని కాకుండా సాగులో ఉన్న యెన్కెపల్లి భూములను రైతుల నుంచి లాక్కోవడం సరైంది కాదని పేర్కొన్నారు. యెన్కెపల్లి రైతులకు అండగా బీజేపీ పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. సాగు చేసుకుంటున్న రైతులకు భూమే ఇవ్వాలని మరో ప్రత్యామ్నయ ఇస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ఈ విషయంలో బాదితులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేయడానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అధ్వర్యంలో త్వరలో కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు, గోశాల ఏర్పాటుకు బీజేపీ వ్యతిరేకం కాదని పేదల నుంచి భూమిని లాక్కోవడం విషయంలో మాత్రం ఉద్యమం చేస్తామని చెప్పారు. రైతులు అందరూ సంఘటితం కావాలని పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే రత్నం, కంజర్ల ప్రకాష్ ఓబీసీ జిల్లా కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్, షాబాద్ కిషన్, మండల అధ్యక్షులు , మాదాపురం శ్రీకాంత్, దా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,తూర్పు శ్రీనివాస్ రెడ్డి,శివకుమార్, బంటు జ్ఞానేశ్వర్, జగపతి యాదవ్, అశోక్ యాదవ్, మాజీ ఎంపీటీసీ డప్పు ఆనంద్, ప్రభాకర్ యాదవ్, అల్లం సాయికిరణ్ గౌడ్, న్యాలటి వెంకటేష్ ,యెన్కెపల్లి రైతులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన అవసరం

**డిప్యూటీ డిఎంహెచ్వో నాగేంద్ర**

**రెండు వారాలు దగ్గు ఉంటే వైద్యులను సంప్రదించండి**

**ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్**







చేవెళ్ల జూలై 10(ప్రజా జ్యోతి): క్షయ వ్యాధి లక్షణాలపై అందరికీ అవగాహన కల్పించి.. నివారణకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా ఉప వైద్యాధికారి నాగేంద్ర సూచించారు. గురువారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పిల్లల్లో టీబీ వ్యాధి నివారణ చర్యలపై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి నాగేంద్ర, జిల్లా టిబి ప్రాజెక్టు మేనేజర్ హనుమంతరావు, జిల్లా కోఆర్డినేటర్ శ్రీ కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం న్యూట్రిషన్ కిట్ లను రోగులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్షయ వ్యాధి నిర్మూలనకు గ్రామాల్లో ఆరోగ్య సిబ్బందివిస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. పిల్లల్లో ఆకలి లేకపోవడం బరువు తగ్గడం, దగ్గు లాంటి లక్షణాలు ఉంటే టీబీ గా గుర్తించాలన్నారు. అనుమానం ఉంటే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ టెస్టులు చేయించుకోవాలన్నారు. టీబీని మొదటి దశలో గుర్తిస్తే ప్రాణాలకు ప్రమాదం ఉండదన్నారు. ఇంట్లో ఒకరికి టీబీ వస్తే అది అందరికీ సోకే ప్రమాదం ఉందని తెలిపారు. టిబి సోకిన పిల్లలు స్కూల్ కి వెళితే తరగతి గదిలోని పిల్లలందరికీ వచ్చే ప్రమాదం ఉందని ఇంట్లో వృద్ధులు తెలియక చిన్న పిల్లలను ముద్దులు పెట్టుకుంటే పిల్లలకు సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. టీబీ అనేది అంటువ్యాధి ఇది మైక్రో బ్యాక్టీరియం ట్యూబర్ క్యూలోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధి ఊపత్తిత్తులను ప్రభావితం చేస్తుందని ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుందన్నారు. టిబి లక్షణాలను సకాలంలో గుర్తించి చికిత్స పొందడం ఎంతో ముఖ్యమని చెప్పారు. చికిత్స చేయకుంటే అది ప్రాణాంతకం కావచ్చని అవగాహన పెంచుకోవడం ద్వారా టీవీని అరికట్టవచ్చని వారు తెలిపారు.ఈ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అరేబియన్ స్పైస్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డి





మహేశ్వరం, జులై 10,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్ పూర్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అరేబియన్ స్పైస్ రెస్టారెంట్ ను మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ పారిజాత మీడియాతో మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సమేతంగా విచ్చేసి విందు చేసేందుకు బోజన ప్రియుల కోసం ఎయిర్ పోర్ట్ మార్గంలో రుచికరమైన డిషెస్ ఏర్పాటు చేయడం విశేషమని అన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొర్రా జగన్ రెడ్డి, జింకల రాధిక శ్రవణ్, రెస్టారెంట్ యాజమాన్యం మొయిజుద్దీన్, సముయుద్దీన్, వయసుద్దీన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గురు పూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తుక్కుగూడ బీజేపీ నాయకుడు జాపాల సుధాకర్





మహేశ్వరం, జులై 10,(ప్రజా జ్యోతి ) మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన గురు పూజోత్సవ కార్యక్ర మంలో తుక్కుగూడ బీజేపీ నాయకుడు జాపాల సుధాకర్ పాల్గొన్నారు. గురువులకు పాదపూజ చేసి అనంతరం వారిని శాలువా పూలతో సన్మానించి చిరు కానుకగా గడియారములను అందజేశారు. ఈ సందర్భంగా గురువులకు జాపాల సుధాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

## మీడియా మిత్రులతో బీసీ సేన



షాబాద్ జులై 10(ప్రజా జ్యోతి) రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా షాద్ నగర్ మీడియా ప్రతినిధులతో బీసీ సేన మహిళా నాయకురాలు జలజ, కాటం భాగ్యలక్ష్మి గౌడ్, స్రవంతి, జయ శ్రీకాంత్ తదితరులు తీసుకున్నప్పటి చిత్రం..

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా యార అశోక్

**ఏకగ్రీవంగా ముదిరాజ్ సంఘం కమిటీ ఎన్నిక**



**యాచారం, జులై 10 (ప్రజాజ్యోతి):** ముదిరాజుల సమస్యలను గుర్తించి తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు యార అశోక్ ముదిరాజ్ అన్నారు. గడ్డమల్లయ్యాగూడలో గురువారం ముదిరాజ్ సంఘం నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా యార అశోక్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడుగా యార మల్లయ్య , కార్యదర్శి గోదాసు కృష్ణయ్య ,కోశాధికారిగా యార వెంకటేష్ , సంయుక్త కార్యదర్శి యార భిక్షపతి ఇతర కార్యవర్గ కమిటీ సభ్యుల్ని పూర్తిస్థాయిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీలో 11 మంది సభ్యులను సలహాదారులుగా ఎన్నుకున్నారు. అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ముదిరాజ్‌ల ఐక్యత కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ వచ్చాక జర్నలిస్టులపై రౌడీ షీట్ పెట్టారు: జర్నలిస్ట్ కేపీ



**షాబాద్ జులై 10(ప్రజా జ్యోతి)** తెలంగాణ వచ్చాక అందరి జీవితాలు బాగుపడతాయి అన్నారు.. ముఖ్యంగా పాత్రికేయులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కానీ అటు ఉద్యమంలోనూ, ఇటు అక్షరాభ్యంలోనూ పోరాడిన మాకు కేసులే మిగిలాయి. తెలంగాణ వచ్చాక తొలి రౌడీషీటర్ గా కేసు నమోదు కాబడింది నాపైనే. ఇలాంటి వ్యవస్థలో ప్రశ్నించాలంటేనే భయమేస్తుంది.. ఇలాంటి ప్రపంచంలో ఉన్నామా..? అనిపిస్తుంది. ఈమధ్య ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రెస్ మీట్ లో ఆయన చెప్పిన విషయాన్ని రాసినందుకు నాకు 50 లక్షలు ఇవ్వాలంటూ నోటీసులు పంపారు. కానీ ఒకటి మాత్రం వాస్తవం.. మీడియాతో పెట్టుకున్న వాళ్ళు ఎవరు ఇప్పటిదాకా బాగుపడలేదు. ఎన్నో అక్రమ కేసులను ఎదుర్కొన్నాం వాటిని న్యాయపోరాటం ద్వారా పరిష్కరించుకున్నాం. ఈ తాటాకు చప్పులకు భయపడేది లేదు అద్దాలమేడలో ఉండి రాళ్లు విసిరితే అవతల వాళ్ళకి కూడా అదే గతి పడుతుందని కెపి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఒక సమయం వస్తుందని మీడియాతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో కాలమే నిర్ణయిస్తుందని హెచ్చరించారు. మీడియాను బెదిరిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కి ఒకటే చెబుతున్నాను మీడియా జోలికి వస్తే ఊరుకునేది లేదు. మీరు ఎన్ని కుట్రలు చేసినా.. ఎన్ని కేసులు వేసిన తగ్గేదేలే...

# కంటోన్మెంట్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఎన్ని




**ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి.....**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్.**

**తిరుమలగిరి జులై 10 (ప్రజాజ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే ఎంత అభివృద్ధి చేశారు ఎన్ని నిధులు కేటాయించారో బహిరంగంగా శ్వేత పత్రం విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్ డిమాండ్ చేశారు.మన భారతీయ సంస్కృతిలో గురువుల స్థానం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని,గురు పౌర్ణమి పురస్కరించుకొని మన దేశానికి దిశానిర్దేశం చేస్తు విశ్వగురువులా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సికింద్రాబాద్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాల కోసం కంటోన్మెంట్ భూములనుకేటాయించడం,ఈ భూముల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రక్షణశాఖకు 303కోట్లను చెల్లించాల్సి వచ్చిందని,అలాంటి సందర్భంలో ఈ నిధులు తిరిగి కంటోన్మెంట్ అభివృద్ధికే జమ అయ్యేలా కేంద్ర రక్షణశాఖ మంత్రి,ప్రధానమంత్రి లను ఒప్పించి మెప్పించగలిగిన ఘనత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లకే దక్కుతుందని అన్నారు.గత కంటోన్మెంట్ బోర్డు సమావేశాల్లో ఈ ప్రతిపాదనలు పాస్ కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అయితే ప్రతి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ మాటిమాటికి ఎంపి ఏమీ చేయలేదని అనడం పరిపాటిగా మారిందని ,సోమ్మొకరిది సోకోకరిది అంటు హేళనగా మాట్లాడుతు కించపరిచే మాటలు వద్దని హితవు పలికారు .సోమ్ము మాదే,సోకు మాదే ఎందుకంటే భూములు కంటోన్మెంట్ వి,303 కోట్ల రూపాయలు కంటోన్మెంట్ కు చెందినవని గుర్తు చేసారు.ఎమ్మెల్యే చెబుతున్నట్లుగా ఎవరు ఎలాంటి అభివృద్ధి చేయలేదంటే,గత ఐదేండ్లలో నాటి పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి,డిఫెన్స్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా కంటోన్మెంట్ అభివృద్ధికై ఎన్ని నిధులు తీసుకురాగలిగారని,అదేవిదంగా మీరు ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్ని నిధులు తీసుకురాగలిగారో వారం రోజులలో ఒక బహిరంగ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు.బానుక నర్మద నామినేటెడ్ సభ్యులుగా,పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సహకారంతో కేంద్ర నిధులు,బోర్డు నిధులతో కంటోన్మెంట్ అభివృద్ధికి అనేక పనులు చేపట్టడం జరిగిందని,

ఈ విషయమై ఒక వారం రోజులలో అభివృద్ధి పనులపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తామని తెలిపారు.నోరు ఉందని ఎవరినైనా అపహాస్యం చేస్తే సహనం నశిస్తుందని,ప్రజాప్రతినిధులుగా మనం ప్రజల అభివృద్ధికోసమే పని చేయాలి కాని ఒకరిని కించపరిచే విధంగా మాట్లాడకుండా ఉండాలని సూచించారు.ఆరోపణలు కాకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అదే ప్రజలకు మీరు చేసే మేలు అని అన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో సిఐఎస్ఎఫ్ పోలీసుల తనిఖీలు

**నకిలీ పత్రాలతో విమానం ఎక్కేందుకు వ్యక్తి యత్నం అరెస్ట్**

**నిందితుడి నుండి నకిలీ ఆధార్ కార్డులు, విమానా టికెట్లు, రబ్బర్ స్టాంపులు, బ్లూటూత్ లు స్వాధీనం**

**నిందితుడు హర్యానకు చెందిన అమిత్ కుమార్ గా గుర్తింపు**






**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** నకిలీ పత్రాలతో విమానం ఎక్కేందుకు వ్యక్తి ప్రయత్నించగా సిఐఎస్ఎఫ్ అధికారులు తనిఖీలు నిర్వహించి ఆ వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ అవుట్ పోస్ట్ సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి హర్యానా కు చెందిన అమిత్ కుమార్ అనే వ్యక్తి ఆగ్రా నుండి శంషాబాద్ విమానాశ్రయం వచ్చి ఇక్కడ నుండి బెంగళూరు విమానానికి వెళ్లే గేట్ నెంబర్ 16 వద్ద సిఐఎస్ఎఫ్ పోలీసులు నిర్వహిస్తున్న భద్రతా తనిఖీలలో తప్పుడు ధృవపత్రాలతో పట్టుబడ్డట్లు సిఐఎస్ఎఫ్ ఎస్ఐ శ్రీ హర్ష సింగ్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నిందితుడు అమిత్ కుమార్ ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి నకిలీ ఆధార్ కార్డులు, స్టడీ సర్టిఫికెట్లు, రబ్బర్ స్టాంపులు, బ్లూటూత్ వంటివి అనుమానాస్పద నకిలీ పత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అమిత్ కుమార్ (అవకాశ్) అనే నకిలీ పేరుతో టికెట్లు బుక్ చేసుకుని నకిలీ పత్రాలతో బెంగళూరులో జరిగే ఓ ఇంటర్వ్యూలో పాల్గొనేందుకు ప్రయాణిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు నిందితుడు అమిత్ కుమార్ ను అరెస్టు చేసి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందన్నారు.

# శిష్యుని జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి గురువు

**అందెల శ్రీరాములు యాదవ్**



**మహేశ్వరం, జులై 10, (ప్రజా జ్యోతి )** మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురు పూర్ణిమ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసిద్ధ గురువర్యులు శ్రీ శ్రీ శ్రీ కోమండూరి శేషాచార్యులు కి శ్రీరాములు పాదపూజ చేసి ఘనంగా సత్కరించి గురువర్యుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గురువర్యుల సేవలు, ఆధ్యాత్మిక మార్గదర్శనం మన ప్రాంత ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంస్కృతి పరంగా గురుపూర్ణిమకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తూప్రతి ఒక్కరు తమ గురువులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి గారు, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, చెవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, నీలా రవి నాయక్, ఇంద్రవత్ రవి నాయక్, అమర్నాథ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, ధ్యాసాన్ని తిరుపతి రెడ్డి, తుమ్మల రమేష్, విక్కీ సాగర్, అంజిరెడ్డి, మురళి చారి, కృష్ణారెడ్డి, పాండురంగా రెడ్డి, శ్యామ్ సుందర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు హైందవి రెడ్డి, బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ జెడి పవన్ కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య**

**డ్రైవర్లను ఫైనాన్స్ వేధింపులు, చలాన్ల నుండి కాపాడాలి**



**యాచారం, జులై 10 (ప్రజాజ్యోతి):** ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య అన్నారు. మండలకేంద్రంలో సిఐటియు, ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆటో స్టాండ్ వద్ద నూతన జెండాను బ్రహ్మయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు చెందినవారు ఎంతోమంది ఆటో డ్రైవర్లు ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని నిరుపేద డ్రైవర్లకు లైసెన్సులు ఇవ్వాలని కోరారు. 2019 నూతన ట్రాన్స్పోర్ట్ జీవో అమలు చేయడం వల్ల సామాన్య ఆటో కార్మికులను కడుపుకోడుతుందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా ఆటోలు ఇవ్వాలని డిమాండ్ చేశారుప్రధానంగా ఏదో కుటుంబంలోని డ్రైవర్లంతా ఆటోలు కొనుగోలు చేసేందుకై ఫైనాన్స్ లను ఆశ్రయించే పరిస్థితి నెలకొందని ఆర్థికంగా వెసులుబాటు కల్పించేలా ఆటో డ్రైవర్లకు ఫైనాన్స్ వేధింపులు ఆపాలని అన్నారు. తరచూ డ్రైవర్లు ట్రాఫిక్ పోలీసులకు చలాన్ల నుంచి కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు అండగా ఉంటాం

**జయ శ్రీకాంత్, చౌదరిగుడా మండల అధ్యక్షురాలు**

**షాబాద్ జులై 10(ప్రజా జ్యోతి)** నాయకుడు ఉన్నత స్థాయికి ఎదగాలన్నా పాత్రికేయుల సహకారం ఎంతో అవసరం. వారు ఇబ్బందులలో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన అవసరం ప్రజాప్రతినిధుల మీద ఉంది. నిజాలను నిర్భయంగా చెప్పినందుకు దాడులు చేయడం సరైన విధానం కాదు. వాళ్లు గొప్ప వార్తలు రాసినప్పుడు మనము సత్కారాలు చేయడం లేదు.. అలాంటప్పుడు తప్పును ఎత్తి చూపినప్పుడు ఎందుకు ప్రశ్నించాలి. వీలైతే చేసిన తప్పును సరిదిద్దుకోవాలి. పాత్రికేయులను టార్గెట్ చేయడం సరైన విధానం కాదు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలను ఆమె రౌండ్ టేబుల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు..



# ఘనంగా డాక్టర్ పోన్సిక్ తృతీయ వర్ధంతి



**బషీరాబాద్ జూలై 10 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజు ఘనంగా డాక్టర్ ఫోన్సిక్ తృతీయ వర్ధంతి పురస్కరించుకుని ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు ఆధ్వర్యంలో యువత ముందుకు వచ్చి రక్తదానం చేశారు, ఈ కార్యక్రమానికి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ పాల్గొని డాక్టర్ పోన్సిక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంలో ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి సర్టిఫికెట్స్ కూడా అందజేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో, సతీష్, రాములు, రియాజ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తిప్పర్తి యాదయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆందోజు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం(టిఎంఈ డబ్ల్యూ ఏ) రాష్ట్ర అధ్యక్షులు, జిహెచ్ఎంసి స్పెషల్ గ్రేడ్ కమిషనర్ డా. తిప్పర్తి యాదయ్య జన్మదిన వేడుకలు గురువారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ఆయన నివాసానికి చేరుకొని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. విప్లవ భావాలను పునికి పుచ్చుకున్న డా. తిప్పర్తి యాదయ్య మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆందోజు రవీంద్ర చారి ఆకాంక్షించారు.

